పార్లమెంటులో రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై నిరసన


రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

అల్లాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హిందువులని చెప్పుకునేవారు హింసావాదులంటూ రాహుల్‌గాంధీ పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ హిందూవాహిని కూకట్‌పల్లి బాగ్ సంయోజక్ శ్రీనివాస్, సహ సంయోజక్ వంశీ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్‌లో వివేకానంద విగ్రహం కూడలి వద్ద నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో హిందూవాహిని ప్రతినిధులు త్రిమూర్తులు, అభిషేక్, సుదర్శన్ ముదిరాజ్, నార్లపురం శ్రీనివాస్, సాయి గణేష్, హరి, చిన్న, లోవ, దీపు, దత్తు, ఆనంద్, చంటి, మహేష్ పాల్గొన్నారు.

మల్లంపేట్‌లో కొనసాగుతున్న కూల్చివేతలు

దుండిగల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ గ్రామంలో అనుమతికి మించి చేపట్టిన నిర్మాణాలను మూడోరోజూ కూల్చివేతలు చేపట్టారు. గ్రామంలోని బొల్లారం రోడ్డులో అనుమతులు లేకుండా ప్రణీత్ కన్‌స్ట్రక్షన్స్ భవన నిర్మాణాలు చేపట్టాయి. దీంతో భవనాల స్లాబ్‌లను పూర్తిగా కూల్చివేసి కబ్జాదారులకు వణుకు పుట్టిస్తున్నారు. మల్లంపేట్‌లో అనుమతిలేని నిర్మాణాలు చాలా ఉన్నాయని, వాటిని కూడా గుర్తించి నిరంతరం కూల్చివేతలు కార్యక్రమాలు కొనసాగుతాయని కమిషనర్ తెలిపారు.

బాధితులు స్వయంగా వచ్చి కలవొచ్చు


సీఐ మల్లేష్

జీడిమెట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బాధితులు ఎవరైనా స్వయంగా వచ్చి తనను కలవొచ్చని, మధ్యవర్తులు అవసరం లేదని ప్రజలకు న్యాయం చేయడమే తమ ధ్యేయమని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అన్నారు. బుధవారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో పలు విషయాలపై చర్చించారు. ప్రధానంగా డ్రగ్‌రహిత ప్రాంతంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తామన్నారు. తమ సిబ్బందిని కూడా ఆదిశగా మలుస్తున్నామని, ఎవరైనా అవకతవకలకు పాల్పడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ ప్రాంతంలో ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఎక్కువగా జీవిస్తున్నారని, వారిపైనా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గచ్చిబౌలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని భవన నిర్మాణదారులు నిర్మాణవ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని జోనల్‌కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. రహదారులను శుభ్రం చేయడం, తద్వారా వచ్చే చెత్తతో పాటు కాలనీలో పేరుకుపోయే నిర్మాణవ్యర్థాలను కాంట్రాక్టర్లు తొలగించాలని ఆదేశించారు. బుధవారం ఆయన పటాన్‌చెరు, రామచంద్రపురం సర్కిళ్లలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ, శ్మశానవాటిక, రైతుబజార్‌లో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేయాలన్నారు.

'డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం'


ఇందిరానగర్‌లో పర్యటిస్తున్న నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లో ఇందిరానగర్‌లో సీసీ రోడ్డు పనులను ఆయన బుధవారం స్థానికులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ గౌరవ అధ్యక్షుడు వీరేశంగౌడ్, అఫ్జల్, సయ్యద్, గోపాల్‌యాదవ్, అహ్మద్, నీరజ, రాణి, సుబ్రహ్మణ్యం, రామ్, సత్తార్ రమేష్ పాల్గొన్నారు.

- విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని సురభికాలనీలోని ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశారు.

హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి: ఐద్వా


బస్తీలో పర్యటిస్తున్న ఐద్వా సంఘం మహిళా నేతలు

బాలానగర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఐద్వా మహిళా సంఘం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం డివిజన్ పరిధి దిల్‌కుష్‌నగర్‌లో చేపట్టిన ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మహిళా నాయకులతో కలిసి బస్తీలో పర్యటించారు. బస్తీలో పని చేయని బోరుకు మరమ్మత్తు, అర్ధాంతరంగా ఆగిపోయిన కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షురాలు విజయ, మహిళా నేతలు లక్ష్మిరాణి, అమీనా, అజీమబేగం, గౌసియా పాల్గొన్నారు.

'హామీలను మరిచిపోయిన సీఎం'

గచ్చిబౌలి: ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర మహిళల కోసం ఎన్నో హామీలను ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను గాలికి వదిలేశారని శేరిలింగపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆరోపించారు. బుధవారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డికి వినతిపత్రం అందజేశారు. మహిళలకు రూ.2500 సాయం, పెళ్లి కూతురుకి తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు, రూ.4వేల పెన్షన్ వంటి హామీలు అమలు చెయ్యకపోవడం విడ్డూరమని అన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఫౌండేషన్ సభ్యులు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

షాపూర్‌నగర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): కీలుకాని సోమయ్య, సోమమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోతే మండలం, సిరికొండ లాలు తాండా, బీక్యాతాండా గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఫౌండర్ కీలుకాని లక్ష్మణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కీలుకాని లక్ష్మణ్, సభ్యులు కీలుకాని వెంకన్న, కీలుకాని వీరన్న,మరుచొక్కారావు, అనంతుల వెంకన్న, వెంకటరెడ్డి పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

బీజేపీలో పలువురు చేరిక

రాయదుర్గం, జూలై 3(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం బీజేపీలో చేరారు. ఈ మేరకు స్థానిక కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి సమక్షంలో మహేష్, నరసింహ, సిద్దు తదితరులు పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి పార్టీలో చేరుతున్నారని కార్పొరేటర్ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి బీజేపీ చేసి చూపిస్తోందన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లాలో గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతునాయక్, సీనియర్ నాయకులు శేఖర్, ప్రభాకర్, రమేష్, ప్రసాద్, మహేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిపై పార్కింగ్

- రోజుల తరబడి నిలుపుతున్న భారీ వాహనాలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


ఖైతాన్ ఫ్యాక్టరీ సమీపంలోని నాలాపై కట్టిన బ్రిడ్జిపై నిలిపిన డీసీఎంలు, లారీలు

ఫతేనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రజల సౌకర్యార్థం రూ.4 కోట్ల నిధులు వెచ్చించి బ్రిడ్జి నిర్మిస్తే అది ప్రైవేటు వ్యక్తులు, ట్రాన్స్‌పోర్టు వాహనాల పార్కింగ్ అడ్డాగా మారింది. శివాలయం రోడ్డులోని ఖైతాన్ ఫ్యాక్టరీ సమీపంలోని నాలాపై నిర్మించిన బ్రిడ్జి పరిస్థితి ప్రస్తుతం ఇలానే ఉంది. పారిశ్రామికవాడకు చెందిన కార్మికులు, ఫతేనగర్ నుంచి బాలానగర్‌కు వెళ్లే కార్మికులు, వ్యాపారులు, విద్యార్థుల సౌకర్యార్థం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన బ్రిడ్జిపై డీసీఎంలు, భారీ కంటైనర్లు, లారీలు రోజుల తరబడి పార్కింగ్ చేస్తున్నారు. బ్రిడ్జిపై భారీ వాహనాల పార్కింగ్‌లు కనపడుతున్నప్పటికీ ట్రాఫిక్ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. కొద్ది రోజుల క్రితం నాలుగైదు వాహనాలు నిలిపి ఉండేది. ప్రస్తుతం పార్కింగ్ చేసే వాహనాల సంఖ్య రోజురోజుకు రెట్టింపవుతోంది. పార్కు చేసిన వాహనాల వద్ద కొందరు మద్యం, గంజాయి సేవిస్తూ బ్రిడ్జిపై హంగామా చేస్తున్నారు. బాలానగర్ వైపు నుంచి వస్తున్న వాహనాలకు అడ్డు పడుతుండడంతో వాహన చోదకులకు తాగుబోతులకు మధ్యం గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు స్పందించి బ్రిడ్జిపై అక్రమ పార్కింగ్‌లను వెంటనే తొలగించాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న నానక్‌రాంగూడకాలనీవాసులు

సమస్యలు పరిష్కరించాలి

వివేకానందనగర్‌కాలనీ: హఫీజ్‌పేట డివిజన్ పరిధి అంబేద్కర్‌కాలనీ, గచ్చిబౌలి డివిజన్ పరిధి నానక్‌రాంగూడకు చెందిన కాలనీల అసోసియేషన్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని సప్తగిరికాలనీలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, పార్కుల సమస్యలను ఎదుర్కొంటున్నామని, వాటికి పరిష్కారం చూపాలంటూ వినతిపత్రం అందజేశారు. ధాత్రినాథ్, నాగరాజు, గోపాల్, కేశవ్, బాబీ పాల్గొన్నారు.

ఒక్క క్లిక్‌తో రూ.14 లక్షలు మాయం

సైబర్ నేరగాళ్లను నమ్మి మోసపోయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని

పటాన్‌చెరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల మాయమాటలు నమ్మి ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఏకంగా రూ.14 లక్షలు పోగొట్టుకుంది. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో చోటుచేసుకోగా పోలీసులు బుధవారం వివరాలను వెల్లడించారు. పటాన్‌చెరు ప్రాంతంలో నివసిస్తూ గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో పని చేస్తున్న మహిళ ఇటీవల ఆన్‌లైన్ పెట్టుబడులపై ఆసక్తి చూపించారు. సైబర్ మాయగాళ్లు చెప్పినట్లుగా పెట్టుబడులు పెడుతూ వెళ్లారు. ప్రారంభంలో లాభాలు చూపించడంతో మరింత ఆశ పెరిగి భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టారు. ఇలా మొత్తం రూ.14 లక్షలు పెట్టుబడులు పెట్టిన తరువాత అటువైపు నుంచి సమాధానం కరువైంది. లింక్ పంపిస్తున్నాం క్లిక్ చేయగానే అకౌంట్‌లోకి నగదు క్రెడిట్ అవుతుందని నమ్మబలికారు. నమ్మకంతో లింక్‌ను క్లిక్ చేయడంతో తన అకౌంట్‌లోని మొత్తం రూ.14 లక్షలు ఖాళీ అయ్యాయి. మోసపోయానని గ్రహించిన సదరు మహిళ పటాన్‌చెరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సైబర్ క్రైం సెల్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెస్ చాంపియన్ శ్రీరామ్

హైదరాబాద్(ఆంధ్రజ్యోతి, క్రీడాప్రతినిధి): తెలంగాణ అండర్-17 చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను హైదరాబాద్‌కు చెందిన యు.శ్రీరామ్ ఆదర్శ్ కైవసం చేసుకున్నాడు. దాదాపు 150 మందికి పైగా ప్లేయర్లు పాల్గొన్న ఈ పోటీలు ఎల్బీ స్టేడియంలోని యోగా హాల్‌లో జరిగాయి. శ్రీరామ్ 6.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, విఘ్నేష్ 6 పాయింట్లతో రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకున్నాడు. బాలికల విభాగంలో బేబీ శివాంశిక టైటిల్ సొంతం చేసుకోగా, గీతిక రన్నరప్‌గా నిలిచింది. రాష్ట్ర చెస్ సంఘం అధ్యక్షుడు కేఎస్ ప్రసాద్ విజేతలకు ట్రోఫీలు బహూకరించారు.

పరావస్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

హైదరాబాద్‌సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యం లో నిరుద్యోగ అభ్యర్థుల కోసం మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బోయిగూడ గుజరాతి భవన్‌లో 6(శనివారం)న నిర్వహించనున్న మేళాలో 50కి పైగా సంస్థలు పాల్గొంటాయని తెలిపారు. ఐటీ, నాన్ ఐటీ, బీపీఓ, ఫార్మాసంస్థల్లో 4 వేలకు పైగా ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

సికింద్రాబాద్-సుబేదార్‌గంజ్ ప్రత్యేక రైళ్లు ఆగస్టు వరకు కొనసాగింపు

హైదరాబాద్‌సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్-సుబేదార్‌గంజ్ మధ్య నడుస్తున్న ప్రత్యేక రైళ్లను ఆగస్టు 27 వరకు కొనసాగించనున్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు (04121/04122) ప్రతీ గురువారం సికింద్రాబాద్ నుంచి, ప్రతీ శనివారం సుబేదార్‌గంజ్ నుంచి బయల్దేరుతాయని అధికారులు తెలిపారు.

ఐటీకారిడార్‌లో మెరుగైన సేవలకు ఆర్టీసీ సర్వే

హైదరాబాద్‌సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఐటీ కారిడార్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సేవలందించే ఆర్టీసీ సర్వేనిర్వహిస్తుందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఎక్స్‌వేదికగా బుధవారం వెల్లడించారు. http://t.co/rYBIFMPycc లింక్‌పై క్లిక్ చేసి ప్రయాణ సమాచారంతో పాటు సలహాలు, సూచనలు ప్రయాణికులు సంస్థకు ఇవ్వాలని అధికారులు కోరారు. ఈ సర్వేలో వచ్చిన సమాచారం ఆధారంగా ఐటీ కారిడార్‌లో ఆర్టీసీ సేవలు మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

పరికిచెరువు బఫర్‌జోన్‌లో అక్రమ కట్టడాలపై కొరడా

కుత్బుల్లాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం పరికిచెరువు బఫర్‌జోన్‌లో నిర్మాణాలు జరుగుతున్న అక్రమ కట్టడాలను తక్షణమే నిలిపివేయాలని జీహెచ్ఎంసీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో, జీహెచ్‌ఎంసీ డీసీ, టౌన్‌ప్లానింగ్ అధికారులతో గాజులరామారం పరికి చెరువు బఫర్‌జోన్ పరిధిలోని సర్వే నెంబర్లు 299, 300, 301, 298 ప్రాంతాన్ని బుధవారం రంగనాథ్ పరిశీలించారు. బఫర్‌జోన్‌లో అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలు వెంటనే నిలిపివేయాలని అధికారులకు సూచించారు. బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపడుతున్నవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెలంగాణ స్టార్టప్‌లకు అంతర్జాతీయ మార్కెట్

'టీ కన్సల్ట్' సేవలను ప్రారంభించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్‌సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆవిష్కరణలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు "టీ కన్సల్ట్" పేరుతో సేవలను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. టీహబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, టీహబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస్, టీకన్సల్ట్ చీఫ్ సందీప్ కుమార్ ముక్కలతో కలిసి "టీ కన్సల్ట్" సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీ కన్సల్ట్ ద్వారా తెలంగాణ స్టార్టప్‌లు అంతర్జాతీయ గుర్తింపు, నిధులు, మార్కెటింగ్, మద్దతు, కొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. తెలంగాణ స్టార్టప్‌లకు ఇది మంచి అవకాశమన్నారు. తెలంగాణ ఆవిష్కరణలు అంతర్జాతీయ స్థాయిని చేరుకోవడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. టీకన్సల్ట్ చీఫ్ సందీప్‌కుమార్ మక్తల మాట్లాడుతూ స్థానిక ఆవిష్కరణలు అంతర్జాతీయ స్థాయిని అందుకునేందుకు, ఆయా దేశాల ప్రమాణాలకు తగినవిధంగా చేర్చేందుకు సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్ పుల్లూరి, రాజీవ్ రావులపాటి, ఈశ్వర్ కోట, టీ హబ్ ఉపాధ్యక్షుడు తాలుక శ్రీనివాస్‌తో పాటు టీ కన్సల్ట్ ప్రతినిదులు పాల్గొన్నారు.

9న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం

- నత్తనడకన ఏర్పాట్లు
- నేటికీ ఖరారు కాని ఉత్సవ కమిటీ
- ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల కోసం నిరీక్షణ


రంగులు వేయకపోవడంతో బోసిపోయి కనిపిస్తున్న ఎల్లమ్మ ఆలయం

అమీర్‌పేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న వైభవంగా జరుగనున్న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణానికి సంబంధించిన ఏర్పాట్లు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఆలయ అధికారుల అవగాహన లోపం, ప్రజాప్రతినిధుల పట్టింపులేమి వెరసి కల్యాణానికి 15 రోజుల ముందు నుంచే ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లు చకచక జరుగాల్సి ఉండగా ఎలాంటి ప్రచారాల ఆర్భాటాలు కనిపించడం లేదు. ఆలయ పరిసరాల్లో ఉన్న డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాల్సిన వాటర్ వర్క్స్ అధికారులు బుధవారం ప్రారంభించారు. నెమ్మదిగా కొనసాగిస్తూ మురుగు వ్యర్థాలను రోడ్లపైనే పడవేస్తున్నారు. ఇకపోతే బల్కంపేట ఓల్ క్రాస్ స్కూల్‌కు వెళ్లే రహదారి నుంచి ఎస్ఎస్ బేకరీ వరకు మధ్యలో ఉన్న డివైడర్లలోని చెట్ల కొమ్మలను నరికి నడి రోడ్డుకు ఇరువైపులా పడవేస్తున్నారు. మాజీ మంత్రి, ప్రస్తుత సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు మృతి చెందడంతో నెల రోజుల వరకు ఆయన ఎలాంటి దైవ కార్యాలయాలకు వచ్చే వీలు లేకుండా పోయింది. దీంతో పలు శాఖల అధికారుల మధ్య సమన్వయం కొరవడింది. రోడ్ల భవనాల శాఖ అధికారులు సైతం ఈ పనులపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. మంత్రి పొన్నం ప్రభాకర్ తూతూ మంత్రంగా ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించి ఆ పై పెద్దగా పట్టించుకుపోవడంతో ఇక్కడ ఏర్పాట్లు మందకొడిగా సాగుతున్నాయి.

● నేటికీ ఖరారు కాని ఉత్సవ కమిటీ

ఎల్లమ్మ కల్యాణానికి 15 రోజుల ముందే ఉత్సవ కమిటీ ప్రారంభం కావాల్సి ఉండగా నేటికీ దాని ఊసేలేకుండాపోయింది. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యదవ్ ఈ కమిటీని ముందస్తుగా ఏర్పాట్లుచేసి వారి బాధ్యతలను అప్పగిస్తూ నిరంతరం పర్యవేక్షించేవారు. ఈసారి మాత్రం కేవలం 15 మందితోనే ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి వారి జాబితాను నేటికీ ప్రకటించలేదు. దీంతో అయోమయం నెలకొంది. ఈ కమిటీని ప్రకటించేందుకు దేవాదాయ శాఖ అధికారులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు.

● కల్యాణం టికెట్లపై అయోమయం

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చే దంపతుల కోసం ఆలయ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు దీని టికెట్ ధరను రూ.2,500గా నిర్ణయించి విక్రయించేవారు. ఈసారి మాత్రం ఎన్ని టికెట్లు ఖరారు చేశారు. ఎంత మంది భక్తులకు విక్రయించారనే స్పష్టతలేకుండా పోయింది. స్థానికులు వెళ్లి తమకు కల్యాణం టికెట్లు కావాలని కోరితే పూర్తిగా విక్రయించినట్లు చెబుతున్నారు. దీంతో ఈవో, సుపరింటెండెంట్‌తో గొడవ పడుతున్నారు. ఇకనైనా ఇన్‌చార్జిమంత్రి పొన్నం ప్రభాకర్ రంగంలోకి దిగి ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై దృష్టి సారించి, ఉత్సవ కమిటీ ఏర్పాటుకు ఆమోదముద్ర వేయాలని పలువురు స్థానికులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

భెల్ బీఎల్‌సీసీఎస్ ఎన్నికల్లో టీఎన్‌టీయూసీ విజయం


ఎన్నికైన డైరెక్టర్లతో రాష్ట్ర టీడీపీ నాయకులు

చందానగర్, జూలై3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజలు తెలుగుదేశం వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందని టీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహులు అన్నారు. భెల్‌లోని బీఎల్‌సీసీఎస్ ఎన్నికల్లో ఐదుగురు డైరెక్టర్లు గెలుపొందడమే ఇందుకు నిదర్శనమని ఆయన అన్నారు. భెల్ కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన డైరెక్టర్లకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కట్టె వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో హుడాకాలనీ పార్టీ కార్యాలయంలో సన్మానసభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేర్పులు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల కోసం టీడీపీ ప్రవేశపెట్టిన అనేక సంస్కరణలు చిరస్థాయిగా నిలిచాయన్నారు. భెల్‌లో ఐదుగురు టీఎన్‌టీయూసీ సభ్యులు విజయఢంగా మోగించడం ఎంతో ఉత్సాహం ఇచ్చిందన్నారు. తెలంగాణాలో జరిగే స్థానిక సంస్థల, మున్సిపాలిటీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాంబశివరావు, జాతీయ అధికార ప్రతినిధి నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌నాయుడు, ఎస్సీసెల్ అధ్యక్షుడు అశోక్, టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు రవీందర్, భెల్ ఎన్నికల్లో గెలుపొందిన డైరెక్టర్లు అనంతయ్య, భిక్షపతి, పరమయ్య, యాదమ్మ, లక్ష్మీ, నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు చిట్టిబాబు, సాంబశివరావు, నాయకులు ఉన్నారు.

సుచిత్ర వైపు ఎంఎంటీఎస్ రైళ్లను పెంచండి

పేట్‌బషీరాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సుచిత్ర రైల్వేస్టేషన్‌కి సుచిత్ర వైపు రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు, ఉద్యోగుల సౌకర్యార్థం ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్యని పెంచాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి సౌత్‌సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్‌కు వినతిపత్రం అందజేశారు. మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో సికింద్రాబాద్ రైల్‌నిలయంలో అరుణ్‌కుమార్‌జైన్‌ను బుధవారం కలిశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. కొంపల్లి అండర్ పాస్ రోడ్డు చాలా సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉందని, అయోధ్య ఎక్స్‌రోడ్డు వద్ద మేడ్చల్-మియాపూర్ రోడ్డుపై రైల్వేగేటు వల్ల నిత్యం ట్రాఫిక్‌కి అంతరాయం ఏర్పడుతోందని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇక్కడ అండర్‌పాస్ లేదా ఆర్‌ఓబీ నిర్మించాలని కోరామన్నారు. దీనికి స్పందించిన జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ త్వరలోనే క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, కో-కన్వీనర్ శివాజీరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, గరిగే శేఖర్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సతీష్‌సాగర్, చండి శ్రీనివాస్, ప్రసాద్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో

భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

- ఉత్తర్వు జారీ చేసిన నగర కొత్వాల్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పలువురు పోలీసు అధికారులు ఏసీబీకి పట్టుబడడం, పలువురిపై అవినీతి ఆరోపణలు రావడంతో ప్రక్షాళన చేసే దిశగా పోలీస్ బాస్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా భారీగా బదిలీలు చేస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
కె.చంద్రశేఖర్	ఎస్‌బీ(స్పెషల్ బ్రాంచి)	ఎస్‌హెచ్‌ఓ కాచిగూడ
పి.లక్ష్మీకాంత్‌రెడ్డి	ఎస్‌హెచ్‌ఓ కాచిగూడ	మల్టీజోన్-2
ఎ.ఆంజనేయులు	ఎస్‌హెచ్‌ఓ తుకారంగేట్	సీసీఎస్ డీడీ
జి.నాగరాజు	ఐటీసెల్	ఎస్‌హెచ్‌ఓ తిరుమలగిరి
సుంకరి విజయ్	ఎస్‌హెచ్‌ఓ తిరుమలగిరి	సరెండర్
డి.మధుసూదన్‌రెడ్డి	ఎస్‌హెచ్‌ఓ మధురానగర్	వెస్ట్‌జోన్ పీసీఆర్
వై.అజయ్‌కుమార్	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ మధురానగర్
టి.కొమరయ్య	డీటీసీ, నల్గొండ	ఎస్‌బీ
ఎస్.సుధీర్‌కుమార్	వెస్ట్‌జోన్ పీసీఆర్	సరెండర్
చుక్కపల్లి పరుశురాం	ఎస్‌బీ	ఎస్‌హెచ్‌ఓ మాసబ్‌ట్యాంక్
జి.గౌరీదేవి	ఎస్‌హెచ్‌ఓ మాసబ్‌ట్యాంక్	సరెండర్
మహ్మద్ ఆసిఫ్	డీఐ టప్పాచబుత్ర	ఎస్‌హెచ్‌ఓ కాలపత్తర్
రౌతు గోపీ	ఎస్‌హెచ్‌ఓ నాంపల్లి	డీఐ టప్పాచబుత్ర
కె.మహేశ్	ఎస్‌హెచ్‌ఓ గోషామహల్(ట్రాఫిక్)	సరెండర్
టి.అశోక్‌కుమార్	సీసీఎస్ మహబూబ్‌నగర్	ఎస్‌హెచ్‌ఓ మలక్‌పేట్(ట్రాఫిక్)
జి.సైదులు	మల్టీజోన్-2	డీఐ చాదర్‌ఘాట్
ఎస్.సైదులు	ఎస్‌హెచ్‌ఓ చాదర్‌ఘాట్	మల్టీజోన్-2
ఎం.రాజు	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ చాదర్‌ఘాట్
పి.సురేశ్	ట్రాఫిక్ అడ్మిన్	మల్టీజోన్-2
బి.నర్సయ్య	ట్రాఫిక్ అడ్మిన్	మల్టీజోన్-2
ఇ.వెంకటరెడ్డి	ఎస్‌హెచ్‌ఓ ఉప్పల్(ట్రాఫిక్)	ట్రాఫిక్ అడ్మిన్
యు.శ్రీనివాసులురెడ్డి	మల్టీజోన్-2	ట్రాఫిక్ అడ్మిన్
పి.మహేందర్	మల్టీజోన్-2	డీఐ మంగళ్‌హాట్
బి.రవికిరణ్	మల్టీజోన్-2	సీసీఎస్ డీడీ
ఎం.శంకర్	టీజీ సీఅండ్‌సీసీ	ఎస్‌హెచ్‌ఓ, తుకారాంగేట్
ఎం.అప్పలనాయుడు	మల్టీజోన్-2	ఎస్‌హెచ్‌ఓ, నాంపల్లి
ఎంఎన్ ఆనంద్‌కుమార్	ట్రాఫిక్ పీఎస్ నల్గొండ	డీఐ, సైదాబాద్
కె.కొండలరెడ్డి	డీఐ సైదాబాద్	మల్టీజోన్-2
వై.రామలింగారెడ్డి	డీఐ ఖైరతాబాద్	మల్టీజోన్-2
బి.శంకర్	సీసీఎస్ డీడీ	మల్టీజోన్-2
ఎస్.రాఘవేంద్ర	ఎస్‌బీ	టాస్క్‌ఫోర్స్ సౌత్‌జోన్
జాకీర్ హుస్సేన్	టాస్క్‌ఫోర్స్ సౌత్‌జోన్	మల్టీజోన్-2
కెఎన్ ప్రసాద్‌వర్మ	పీసీఆర్ సౌత్‌జోన్	టాస్క్‌ఫోర్స్ ఈస్ట్‌జోన్
డి.వెంకట్ రెడ్డి	టాస్క్‌ఫోర్స్ ఈస్ట్‌జోన్	ఎస్‌బీ
కె.సైదులు	సైబర్ క్రైమ్స్	టాస్క్‌ఫోర్స్ నార్త్‌జోన్
ఎం.రామక్రిష్ణారెడ్డి	సీసీఎస్ డీడీ	మల్టీజోన్-2
సీతారాములు	మల్టీజోన్-2	సీసీఎస్ డీడీ

టీజీఐఐసీ జోనల్ మేనేజర్‌ను కలిసిన జీడిమెట్ల పారిశ్రామికవేత్తలు

జీడిమెట్ల: జీడిమెట్ల పారిశ్రామికవాడ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని టీజీఐఐసి జోనల్ మేనేజర్ అనురాధా అన్నారు. బుధవారం జేఎన్‌ఎంఐఏఎస్‌ఎస్ కమిటీ సభ్యులు జీడిమెట్ల జోనల్ కార్యాలయంలో అనురాధను కలిసి జ్ఞాపికను అందించారు. పారిశ్రామికవేత్తలు కూడా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి సంస్థకు తోడ్పాలని కోరారు. వాసుదేవరెడ్డి, ఏఎల్‌ఎన్‌రెడ్డి, ఇందుకూరి భాస్కరరాజు, కృష్ణ, కృష్ణకిషోర్ పాల్గొన్నారు.

క్రేన్ వైరు తెగి ఒకరి మృతి

మరొకరికి గాయాలు


రాములు మృతదేహం

నిజాంపేట్,జూలై 3(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణం వద్ద మెటీరియల్ సరఫరా చేసే క్రేన్ వైరు తెగిపోయి విద్యుత్ లైన్‌పై పడటంతో అక్కడ పని చేస్తున్న ఇద్దరు కార్మికులు విద్యుదాఘాతానికి గురయ్యారు. వీరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రగాయాల పాలైయ్యారు. ఈ సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. మెదక్ జిల్లాకు చెందిన రాములు(56), సురేస్ అనే కార్మికులు బాచుపల్లిలోని కౌసల్య కాలనీ డాల్ఫిన్ కన్‌స్ట్రక్షన్‌వద్ద పని చేస్తున్నారు. బుధవారం ఉదయం పనులు చేస్తుండగా మెటీరియల్ సరఫరా చేసే క్రేన్ వైరు తెగిపోయి ప్రధాన విద్యుత్ లైన్‌పడటంతో ఇద్దరు కార్మికులు విద్యుదాఘాతానికి గురయ్యారు. ఈ సంఘటనలో రాములుకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సురేష్ అనే కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆసుపత్రికి తరలించారు. బాచుపల్లి పోలీసులు రాములు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బిల్డర్, కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యం వల్లనే రాములు మృతి చెందాడని, బాధ్యులపై కేసులు నమోదు చేసి కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి: ఎస్‌ఎఫ్‌ఐ

బాలానగర్/షాపూర్‌నగర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): నీట్, నెట్ పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం తలపెట్టిన కేజీ టూ పీజీ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్ఐ నాయకులు బుధవా రం పిలుపునిచ్చారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలని విద్యార్థి నాయకులు కార్తీక్, చందు, నితీష్, అరుణ్ డిమాండ్ చేశారు.

- నీట్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 4న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బంద్‌ను విజయవం తం చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లాజాన్ ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులు, విద్యాసంస్థల నిర్వాహకులు సహకరించాలని కోరారు.

జూనియర్ కాలేజీలో దంత వైద్య శిబిరం


వైద్య శిబిరంలో సిబ్బంది, డాక్టర్‌లు

దుండిగల్ కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మల్లారెడ్డి డెంటల్ కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్ఎస్ఎస్ యూనిట్‌వారిలే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. వైద్యులు చర్యలు తీసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.తిరుపతయ్య, అధ్యాపకులు, డాక్టర్‌లు పాల్గొన్నారు.